# బయాలజీ

1. ఏ కుటుంబానికి చెందిన మొక్కలు నేలలో నత్రజని శాతాన్ని పెంచుతాయి?
   ఎ) పోయేసి బి) ఆస్టరేసి సి) లెగ్యుమినేసి డి) జిమ్నోస్పర్మ్స్
2. బార్లీ విత్తనాల నుంచి తయారు చేసే మద్యపానం?
   ఎ) రమ్ బి) బ్రాందీ సి) బీరు డి) వైన్
3. రామ్‌సర్ కన్వెన్షన్ అనే అంతర్జాతీయ విధానం వేటి పరిరక్షణకు సంబంధించింది?
   ఎ) సముద్ర జలాలు బి) నదీజలాలు సి) అడవులు డి) చిత్తడి నేలలు
4. చాలా వేగంగా పెరిగే మొక్క?
   ఎ) వేప బి) వెదురు సి) నేరేడు డి) మామిడి
5. చెరకు తర్వాత ఎక్కువ చక్కెరనిచ్చే పంట?
   ఎ) వేరుశనగ బి) బంగాళదుంప సి) బీట్‌రూట్ డి) క్యారెట్
6. థెయిన్ అనే ఉత్తేజక పదార్థం ఏ పానీయంలో ఉంటుంది?
   ఎ) శీతల పానీయాలు బి) టీ సి) వైన్ డి) కాఫీ
7. పిప్పర్‌మింట్ మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
   ఎ) కాయలు బి) విత్తనాలు సి) పత్రాలు డి) పుష్పాలు
8. తామర దేని ద్వారా వస్తుంది?
   ఎ) బ్యాక్టీరియా బి) వైరస్ సి) శిలీంద్రాలు డి) వైరాయిడ్
9. వీటిలో అంటు వ్యాధి కానిది?
   ఎ) పోలియో బి) ఎయిడ్స్ సి) క్షయ డి) గవదబిళ్లలు
10. సుగంధ ద్రవ్యంగా ఉపయోగించే లవంగాలు మొక్కలోని ఏ భాగానికి చెందినవి?
    ఎ) పత్రం బి) విత్తనం సి) కాయ డి) పుష్పం
11. దేవదారు వృక్షాలు ఏ అడవుల్లో ఎక్కువగా కనిపిస్తాయి?
    ఎ) మడ బి) చిత్తడినేలలు సి) కోనిఫెర్ డి) ఏవీకావు
12. ఏ.ఆర్.టి అంటే?
    ఎ) యాంటీ రెట్రో వైరల్ థెరపీ బి) యాంటీ రిస్క్ థెరపి
    సి) ఆల్ రెట్రో వైరల్ థెరపీ డి) ఆల్ రిస్క్ థెరపీ
13. వ్యాధి నిరోధకత కలిగించే కణాలు?
    ఎ) ఎర్రరక్త బి) నాడీ

సి) లింపోసైట్‌లు డి) థ్రాంబోసైట్‌లు

14. రక్తదానంలో రక్తాన్ని వేటి నుంచి సేకరిస్తారు?

ఎ) దమనులు బి) సిరలు సి) కండరాలు డి) చర్మం

15. రక్తాన్ని శుద్ధిచేసే అవయవం?

ఎ) నేత్రాలు బి) మూత్రపిండాలు సి) కాలేయం డి) క్లోమం

16. వేరు రూపాంతరం?

ఎ) బంగాళదుంప బి) వేరుశనగ సి) క్యారెట్ డి) పైవన్నీ

17. మెదడు వాపు వ్యాధి కారక వైరస్?

ఎ) వేరియోలా బి) వారిసెల్లా సి) ఆర్బో డి) రైనో

18. క్యాబేజీ అనేది?

ఎ) పుష్పం బి) శాఖీయ మొగ్గ సి) కాయ డి) శాఖ

19. చిన్నపేగును ప్రభావితం చేసే వ్యాధి?

ఎ) కలరా బి) టైఫాయిడ్ సి) డయేరియా డి) పైవన్నీ

20. ప్రొటీన్‌లను జీర్ణం చేసే ఎంజైమ్?

ఎ) లైపేజ్ బి) టయలిన్ సి) పెప్సిన్ డి) న్యూక్లియేజ్

21. వీటిలో మృదు ఫలం?

ఎ) టమాటో బి) ద్రాక్ష సి) అరటి డి) పైవన్నీ

22. కాండం ద్వారా కొత్త మొక్కలు ఉత్పత్తి చేసుకునే మొక్క?

ఎ) టమాటో బి) మామిడి సి) అరటి డి) నేరేడు

23. తోలు పరిశ్రమల్లో చర్మ శుద్ధి కోసం ఉపయోగించే పదార్థం?

ఎ) లేటెక్స్ బి) రెసిన్‌లు సి) టానిన్‌లు డి) ఆల్కలాయిడ్స్

24. రబ్బరు తయారీలో ఉపయోగించేవి?

ఎ) లేటెక్స్ బి) రెసిన్‌లు సి) టానిన్‌లు డి) ఆల్కలాయిడ్స్

25. దక్షిణ భారతదేశ వంటల్లో ప్రత్యేకంగా ఉపయోగించే ఇంగువ ఏరకం?

ఎ) జిగురు బి) జిగురు రెసిన్ సి) లేటెక్స్ డి) పైవేవీకావు

26. కాయలు ఫలాలుగా పక్వం చెందటానికి తోడ్పడే వాయువు?

ఎ) మీథేన్ బి) ఇథిలిన్ సి) హైడ్రోజన్ డి) నైట్రోజన్

27. శారీరక పరిపక్వతలో తోడ్పడే హార్మోన్?

ఎ) గ్రోత్ బి) థైరాక్సిన్ సి) ప్రోలాక్టిన్ డి) ఆక్సిటోసిన్

28. విత్తనాలు లేని ఫలాల ఉత్పత్తికి ఉపయోగించే ఫైటో హార్మోన్?

ఎ) సైటోకైనిన్ బి) ఆక్సిటోసిన్ సి) జిబ్బరెల్లిన్ డి) ఇథిలిన్

29. మొక్కలకు అవసరమయ్యే అత్యావశ్యక మూలకాలు?

ఎ) నైట్రోజన్, మెగ్నీషియం, పొటాషియం　బి) నైట్రోజన్, పాస్ఫరస్, మెగ్నీషియం

సి) నైట్రోజన్, మాంగనీస్, మెగ్నీషియం　డి) నైట్రోజన్, పాస్ఫరస్, పొటాషియం

30. జీవ ఎరువులుగా ఉపయోగపడేవి?

ఎ) రైజోబియం　బి) నాస్టాక్　సి) అనాబినా　డి) పైవన్నీ

31. హై ఫీవర్‌కు కారణం?

ఎ) బ్యాక్టీరియా　బి) వైరస్　సి) కాలుష్యం　డి) ప్రోటోజోవా

32. ట్రెంచ్ ఫీవర్‌కు కారణం?

ఎ) వైరస్　బి) ప్రోటోజోవా　సి) బ్యాక్టీరియా　డి) శిలీంధ్రాలు

33. కోడిగుడ్ల ద్వారా లభ్యమయ్యే పోషకాలు?

1) కాల్షియం　2) ప్రొటీన్‌లు　3) విటమిన్ ఎ

ఎ) 1　బి) 1,2　సి) 1,3　డి) 1,2,3

34. శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది కలిగించే ఆస్తమా లేదా ఉబ్బస వ్యాధి గురించి వీటిలో సరైంది?

1) అలర్జీకి సంబంధించింది　2) కాలుష్యం వల్ల ఎక్కువవుతుంది

3) అంటువ్యాధి

ఎ) 1　బి) 2　సి) 1,2,3　డి) 1,2

35. శరీరంలోకి ప్రవేశించిన విష పదార్థాలను నిర్వీర్యం చేసే శక్తి ఉన్న అవయవం?

ఎ) గుండె　బి) కాలేయం

సి) క్లోమం　డి) థైరాయిడ్ గ్రంథి

36. విటిలిగో ఏ అవయవానికి సంబంధించిన వ్యాధి?

ఎ) నేత్రం　బి) చర్మం

సి) మూత్రపిండం　డి) ఎముకలు

37. కంటిలో ద్వి కుంభాకార కటకం పారదర్శకత కోల్పోవడం వల్ల సంభవించే దృష్టిలోపం?

ఎ) మయోపియా　బి) హైపరోపియా

సి) కాటరాక్ట్　డి) కంజెక్టివైటిస్

38. సంపూర్ణ ప్రొటీన్?

ఎ) ఆకు కూరలు　బి) పప్పులు

సి) మాంసం　డి) దుంపలు

39. మాదకద్రవ్యంగా ఉపయోగిస్తోన్న కొకైన్ మొక్క ఏ భాగం నుంచి సేకరిస్తారు?

ఎ) గింజలు　బి) పత్రాలు

సి) వేర్లు డి) కాండం

**40. నల్లమందు ఎలా తయారవుతుంది?**

ఎ) ప్రయోగశాలలో రసాయనాల ద్వారా

బి) మొక్కల నుంచి

సి) భూగర్భ ఖనిజాల నుంచి

డి) సముద్ర గర్భ పదార్థాల నుంచి

**41. ఏ మొక్క నుంచి రక్తపోటు (బీపీ) తగ్గించే మందు తయారు చేస్తారు?**

ఎ) సింకోనా బి) రావుల్ఫియా

సి) అజాడిరక్టా డి) నికోటియానా

**42. హెపారిన్ గురించి కింది వాటిలో సరైంది?**

1) కాలేయం ఉత్పత్తి చేస్తుంది

2) రక్తం గడ్డ కట్టకుండా చూస్తుంది

3) రక్తాన్ని గడ్డ కట్టిస్తుంది

ఎ) 1, బి) 1,2 సి) 1,3 డి) 3

**43. బయోడీజిల్ ఉత్పత్తిలో ఉపయోగించే ముడి సరకు?**

1) కానుగ విత్తనాలు

2) జట్రోపా విత్తనాలు 3) సోయా నూనె

ఎ) 1 బి) 1,2 సి) 1,3 డి) 1,2,3

**44. కాల్షియం ఎక్కువగా లభ్యమయ్యే పదార్థం?**

ఎ) పాలు బి) ఆకు కూరలు

సి) మాంసం డి) మామిడి

**45. కింది వాటిలో సరైంది?**

ఎ) వేప – నింబిన్ బి) పొగాకు – క్వినైన్

సి) సర్పగంధి – నికోటిన్

డి) సింకోనా – రిసర్పిన్

SAKSHI

**సమాధానాలు**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | సి | 2 | సి | 3 | డి | 4 | బి | 5 | సి |
| 6 | బి | 7 | సి | 8 | సి | 9 | బి | 10 | డి |
| 11 | సి | 12 | ఎ | 13 | సి | 14 | ఎ | 15 | బి |
| 16 | సి | 17 | సి | 18 | బి | 19 | డి | 20 | సి |
| 21 | డి | 22 | సి | 23 | సి | 24 | ఎ | 25 | బి |
| 26 | బి | 27 | బి | 28 | సి | 29 | డి | 30 | డి |
| 31 | సి | 32 | సి | 33 | డి | 34 | డి | 35 | బి |
| 36 | బి | 37 | సి | 38 | సి | 39 | బి | 40 | బి |
| 41 | బి | 42 | బి | 43 | డి | 44 | ఎ | 45 | ఎ |